U2AS1

## రక్తహీనత పరీక్ష మరియు నిర్ధారణ

### విభాగం1 : రక్తహీనత నిర్ధారణ

ఈ విభాగంలో మనము మొదట రక్తహీనతను ఎలా నిర్ధారించాలో మరియు డిజిటల్ హిమోగ్లోబిన్ మీటర్ ఉపయోగించి రక్తహీనతను ఎలా పరీక్షించాలో నేర్చుకుంటాం.

మొదట మనము రక్తహీనత నిర్ధారణను చూద్దాం. ఇంతకు ముందు విభాగంలో మనము వైద్యపరమైన లక్షణాలను మరియు చిహ్నాలను గమనించి లేదా హిమోగ్లోబిన్ పరీక్ష ద్వారా రక్తహీనతను ఎలా గుర్తించాలో చూసాము.

అదే విధంగా వైద్య పరమైన లక్షణాలు రక్తహీనతను ఖచ్చితంగా అంచనా వేయలేమని కూడా తెలుసుకున్నాము. అందుచేత వివిధ వయసుల వారిలో హిమోగ్లోబిన్ స్థాయిలో కొన్ని ఖచ్చితమైన కట్ ఆఫ్ విలువలని ఆధారంగా చేసుకుని రక్తహీనతను అంచనా వేయడం జరుగుతుంది.

ఈ విభాగంలో నేర్చుకునే అంశాలు:

- వివిధ వయస్సుల వారిలో హిమోగ్లోబిన్ స్థాయి ఆధారంగా రక్తహీనత నిర్ధారణ.
- వివిధ వయస్సు వారిలో హిమోగ్లోబిన్ స్థాయి ఆధారంగా రక్తహీనత యొక్క తీవ్రతను అంచనా వేయటం.

ఇంతకు ముందు అనుకున్నట్లుగా ఆరోగ్యపరమైన లక్షణాలు మరియు చిహ్నాలు రక్తహీనతను ఖచ్చితంగా నిర్ధారించలేవు. అందుచేత రక్తహీనతను నిర్ధారించడానికి కొన్ని ప్రమాణాలను పాటించాల్సి ఉంటుంది.

రక్తహీనతను నిర్ధారించే హీమోగ్లోబిన్ స్థాయిలు ఏమిటి?

WHO కట్ ఆఫ్ విలువలు వివిధ వయస్సు వారిలో వేర్వేరుగా ఉంటాయి.

6 నుండి 59 నెలల వయస్సు పిల్లల్లో హిమోగ్లోబిన్ 11 g/dl లేదా అంత కన్నా ఎక్కువ ఉన్నవారికి రక్తహీనత లేదని చెప్పవచ్చు. హిమోగ్లోబిన్ 10 నుండి 10.9 g/dl ఉన్నవారికి తేలికపాటి రక్తహీనత; 7 నుండి 9.9 g/dl ఉన్నవారికి మధ్యస్థ రక్తహీనత గాను, 7 g/dl కన్నా తక్కువ ఉన్నవారికి తీవ్రమైన రక్తహీనత ఉందని చెప్పవచ్చు.

5 నుండి 11 సంవత్సరాల వయస్సు పిల్లల్లో హిమోగ్లోబిన్ 11.5 g/dl లేదా అంత కన్నా ఎక్కువ ఉన్నవారికి రక్తహీనత లేదని చెప్పవచ్చు. హిమోగ్లోబిన్ 11 నుండి 11.4 g/dl ఉన్నవారికి తేలికపాటి రక్తహీనత, 8 నుండి 10.9 g/dl ఉన్నవారికి మధ్యస్థ రక్తహీనత, 8 g/dl కన్నా తక్కువ ఉన్నవారికి తీవ్రమైన రక్తహీనత ఉందని చెప్పవచ్చు.

12 నుండి 14 సంవత్సరం వయస్సు పిల్లల్లో మరియు 15 సంవత్సరంల కన్నా ఎక్కువ వయస్సు ఉన్న గర్భిణీలు కాని స్త్రీలల్లో హిమోగ్లోబిన్ 12 g/dl లేదా అంతకన్నా ఎక్కువ ఉన్నవారికి రక్తహీనత లేదని చెప్పవచ్చు. హిమోగ్లోబిన్ 11 నుండి 11.9 g/dl ఉన్నవారికి తేలిక పాటి రక్తహీనత, 8 నుండి 10.9g/dl ఉన్నవారికి మధ్యస్థ రక్తహీనత , 8 g/dl కన్నా తక్కువ ఉన్నవారికి తీవ్రమైన రక్తహీనత ఉందని చెప్పవచ్చు.

గర్భిణీ స్త్రీలల్లో సాధారణ హిమోగ్లోబిన్ స్థాయి 11 g/dl లేదా అంత కన్నా ఎక్కువ. హిమోగ్లోబిన్ 10 నుండి 10.9 g/dl ఉన్నవారికి తేలిక పాటి రక్తహీనత, 7 నుండి 9.9 g/dl ఉన్నవారికి మధ్యస్థ రక్తహీనత, 7 g/dl కన్నా తక్కువ ఉన్నవారికి తీవ్రమైన రక్తహీనత ఉందని చెప్పవచ్చు.

15 సంవత్సరంల కన్నా ఎక్కువ వయస్సు ఉన్న పురుషులలో సాధారణ హిమోగ్లోబిన్ స్థాయి 13 g/dl లేదా అంత కన్నా ఎక్కువ. హిమోగ్లోబిన్ 11 నుండి 12.9 g/dl ఉన్నవారికి తేలికపాటి రక్తహీనత, 8 నుండి 10.9 g/dl ఉన్నవారికి మధ్యస్థ రక్తహీనత గాను, 8 కన్నా తక్కువ  ఉన్నవారికి తీవ్రమైన రక్తహీనత ఉందని చెప్పవచ్చు.

క్లుప్తంగా చెప్పాలంటే వైద్యపరమైన లక్షణాలు మరియు చిహ్నాలు రక్తహీనతను నిర్ధారించడానికి సహాయకరంగా ఉన్నప్పటికీ ఖచితమైనవి కావు. అందుచేత డిజిటల్ హిమోగ్లోబినోమీటర్ ద్వారా హిమోగ్లోబిన్ పరీక్ష సిఫార్సు చేయబడింది. అదే విధంగా వివిధ వయస్సుల వారిలో WHO నిర్ణయించిన హిమోగ్లోబిన్ కట్ ఆఫ్ విలువల ఆధారంగా రక్తహీనత యొక్క తీవ్రతను గుర్తించవచ్చు.